
సుభాష్‌నగర్ రామాలయంలో సీతారామలక్ష్మణ విగ్రహాలు


వేల్పూర్‌లోని రామాలయంలో పూజలు నిర్వహించేందుకు తరలివచ్చిన భక్తులు


నగరంలోని ఖిల్లా రామాయలంలో వేసిన ముగ్గు


బోధన్‌లోని గంజ్‌రోడ్డులో శోభాయాత్ర ..


జిల్లాకేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో రామ,లక్ష్మణ,సీత వేషధారణలో చిన్నారులు


నాందేవ్‌వాడలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# గ్రామాలకు ఆధ్యాత్మిక శోభ

- ఊరూరా మార్మోగిన శ్రీరామ నామం
- గ్రామాల్లో భారీ శోభాయాత్రలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తులకు అన్నదానం
- బాల రాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షించేందుకు ఎల్ ఈడీ స్క్రీన్ల ఏర్పాటు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 22: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా సోమవారం శ్రీరామ నామం మార్మోగింది. ఉదయాన్నే వాకిళ్లలో కల్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. గుమ్మాలకు మామిడి ఆకులతో తోరణాలు కట్టారు. ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించారు. ప్రతి ఇంటికీ కాషాయపు జెండాలను కట్టడంతో అంతటా పండుగ వాతావరణం కనిపించింది. జిల్లాలోని రామాలయాలతోపాటు ఇతర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లో ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహించారు. భక్తుల కోలాటం, నృత్యాలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం, సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అయోధ్యలో శ్రీరామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షించేందుకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. దీంతో ప్రధాని మోదీ నిర్వహించిన కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలను భక్తులు కనులారా వీక్షించారు. ఆలయాల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీలు, సీఐల ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. మోస్రా మండల కేంద్రంతోపాటు వర్ని మండలంలోని జాకోర, వెంకటేశ్వర క్యాంపులో ఉన్న రామాలయాల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఏదైనా పని తలపెడితే మోస్రా రామాలయాన్ని దర్శించుకుంటానని తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఖిల్లా రామాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ధర్పల్లి, సిరికొండ, మైలారం, రూరల్ మండలంలోని శ్రీనగర్‌లో ఉన్న రామాలయాల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు పూజలు చేశారు. తెలంగాణ యూనివర్సిటీలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో పూజలు చేసి, కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్ సెమినార్ హాల్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. 1992లో చలో అయోధ్య కార్యక్రమంలో భాగంగా వేల్పూర్ నుంచి కర సేవకులుగా వెళ్లిన అప్పటి రామ భక్తులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సన్మానించారు. కమ్మర్‌పల్లి, వేల్పూర్, భీమ్‌గల్, బాల్కొండ, ముప్కాల్, మోర్తాడ్, బోధన్ పట్టణం, బోధన్ మండలం, రెంజల్, నవీపేట, ఎడపల్లి, నందిపేట, మాక్లూర్, ఆర్మూర్‌టపట్టణం, మండలంలోని రామాలయాల వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరాముని విగ్రహలతో శోభాయాత్రలు చేపట్టారు.


నందిపేట్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు


కోటగిరిలో రాముడి కటౌట్ వద్ద పూజలు చేస్తున్న భక్తులు


ఎడపల్లి మండలం జైతాపూర్ రామాలయంలో కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు


గోల్‌హన్మాన్ ఆలయంలో పూజలు చేస్తున్న మేయర్ నీతూకిరణ్


కమ్మర్‌పల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు


రెంజల్ మండలం కందకుర్తిలో శోభాయాత్ర ..



వేల్పూర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


బోధన్ మండలం కల్దుర్కిలో కరసేవకులను సన్మానిస్తున్న గ్రామస్తులు


బాల్కొండలో శ్రీరామలక్ష్మణ్, హనుమాన్ వేషధారణలో చిన్నారులు,


ఆర్మూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి


నగరంలోని శంబుని గుడిలో దీపాలు వెలిగిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా


ధర్పల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు


రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లిలో..

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower **Thota Karthik** s/o Thota Oddenna, Occ:Business, R/o H.No. 2-5, Amrad (V) Makloor Mandal, Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Smt. Thota Latha w/o Thota Oddenna** R/o H. No. 2-5, Amrad (V) Makloor Mandal, Nizamabad (Dist). The above prospective loanee and Guarantor agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property... Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing M.T. Roofed House with Open place, bearing G.P. No. [2-4], [2-5] & [ 2-6] situataed at Amrad Village of Makloor mandal and Nizamabad district, within the limits of Gram Panchayath of Amrad, under the jurisdiction of Regn. Sub Dist Nizamabad Rural [Subject matter of the Regd. Sale Deed Doct No.2399/2015 Dt.21-04-2015, SRO Nizamabad Rural). **Total area 186-80 Sq. Yds equal to 156-18 Sq. Mtrs**
**Bounded by** : North : By Common lane & house of Nadipi Oddenna,South : By House of T.Rajanna & then Road,East : By Road, West: By House of B.Ganesh

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower **Thota Bhoomeshwar** S/o Chinna Gangaram, Occ:Business, R/o H.No. 4-44/1 Gannaram (V) Indalwai Mandal, Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Smt. Thota Raja Laxmi w/o Bhoomeshwar** R/o H.No. 4-44/1 Gannaram (V) Indalwai Mandal, Nizamabad (Dist). The above prospective loanee and Guarantor agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Open Plot No. 42 comprised under sy no. 1365/E, 1366/EE situated at Gannaram Village, Indalwai Mandal, Nizamabad District, within the limits of Gram Panchayath of Gannaram, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural [Subject matter of the Regd. Sale Deed Doct No.8691/2023 Dt.30-09-2023, SRO Nizamabad Rural). Total area 240.00 Sq. Yds equal to 200-66 Sq.Mtrs
**Bounded by** : North : By Land of Kunta Chinnolla Ramulu and others, South : By Plot no- 36,East : By Road, West : By Plot No- 41

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I Dist. Nizamabad** agreed to accord Loan to Borrower **Ernala Arun Kumar** S/o Laxman Age 26 Yrs, Occ: Business, R/o H.No :2-87/3D, Jalalpur (V) Nizamabad (Rural) Mandal, Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Ernala Laxmi** W/o Laxman. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing RCC Roofed House with Open place bearing G.P No.4-11/2, vide Assessment No.3414, situated at Dharyapur Village, Navipet Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat of Navipet, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd. Sale Deed Doct No.6600/2023 Dt.27.07.2023, SRO Nizamabad Rural].Total area 100.00 Sq. Yds equal to 83.61 Sq.Mtrs RCC Roofed Plinth area 567.00 Sq.fts
**Bounded by (Within one boundary)**:
North:G.P.Road,South:House of Smt Sunkoji Subadhra,East: House of Gadde Chandrakala West : House of Manjula

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Abhilash Vikram Asadi** S/o Vikram Asadi, Aged 44 Yrs, Occ: Business, R/o H.No.6-2-32/204, SVS Sairam Enclave, 3rd Floor, Opp:Ayyappa Temple, Subash Nagar, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Part of Open place bearing part of G.P.No.(1-124/29/24/1) situated at Mugpal Village, Mandal Mugpal, Dist. Nizamabad admeasuring 234.00 Sq. Yds or 195.64 Sq.Mtrs, (Out of total area 1170.00 Sq. Yds) within the limits of Gram Panchayat Mugpal, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Document No.8356/2021, Dtd.18.06.2021 SRO Nizamabad].
**Bounded by,** North :: Road,South : Indian Oil Petrol Bunk,East :: Part of Open Place of Donor,West :: Open place of Neighbours.

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

## మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి

వినాయక్‌నగర్, జనవరి 22 : మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతామని సుబేదార్ ఏఎస్.రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సైనిక వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులతో సోమవారం సమావేశమై మాట్లాడారు. మద్రాస్ రెజిమెంట్ పరిధిలో పనిచేసిన మాజీ సైనికోద్యోగుల సంక్షేమానికి పాటు పడుతామన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన సదుపాయాలతోపాటు పెన్షన్లు, వైద్యసేవలకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు ప్రధాన్ జైసాగర్, గంగాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

మోర్తాడ్, జనవరి22: రెంజల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గడ్డం జనార్దన్‌రెడ్డి మెమోరియల్ 68వ ఉమ్మడి జిల్లాస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో తిమ్మాపూర్ జట్టు ప్రథమస్థానంలో, బాలికల విభాగంలో తిమ్మాపూర్ జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, పురుషోత్తం, చరణ్, గంగయ్య, లక్ష్మణ్, స్వర్ణలత, పీడీ శ్యామ్ పాల్గొన్నారు.

## చందూర్‌లో బస్టాండ్ ప్రారంభం


బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

చందూర్, జనవరి 22 : మండలకేంద్రంలో నూతన బస్టాండ్‌ను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పాత బస్టాంగ్‌ను తొలగించి నూతనంగా నిర్మాణం చేపట్టడంతో ప్రయాణికులకు సౌకర్యంగా మారిందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, సర్పంచ్ సాయారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, సొసైటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి, జనవరి 22 : మాధవ్‌నగర్ కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల నిజామాబాద్ బాలుర-2లో 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్వేత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 60 మైనార్టీ సీట్లు, 20 నాన్ మైనార్టీ సీట్లు, 6వ తరగతిలో 30 మైనార్టీ, 7వ తరగతిలో 33 మైనార్టీ, 8వ తరగతిలో 21 మైనార్టీ సీట్లు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలో 60 మైనార్టీ, 20 నాన్ మైనార్టీ సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7995057904 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ముప్కాల్, జనవరి 21: కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రాహాన్ని సోమవారం ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మా వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ బద్దం నర్సవ్వా నర్సారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి, ఉమాశంకర్, రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపులపై అధికారుల దాడులు

వినాయక్‌నగర్, జనవరి 22 : ఎలాంటి పన్ను చెల్లించకుండా మహారాష్ట్రం నుంచి అడ్డదారుల్లో అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లను జిల్లా కేంద్రంలో విక్రయిస్తున్నట్లు ఐటీసీ (ఇండియన్ టొబాకో కంపెనీ) అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని అధికారులు రెండో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై అశోక్, సిబ్బందితో కలిసి ఐటీసీ అధికారులు హైమదీ బజార్ ఏరియాలోని అబ్బు కిరాణా షాపుపై దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన వివిధ కంపెనీలకు చెందిన సిగరెట్లను గుర్తించి సీజ్ చేశారు. పట్టుబడిన ఈ సిగరెట్ల విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని వెల్లడించారు.

## సంక్షిప్తంగా..

- కమ్మర్‌పల్లి, జనవరి 22: బషీరాబాద్‌లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సదస్సు నిర్వహించారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, ఎంపీటీసీ తోట జ్యోతి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీవో సదాశివ్, ఆర్ఐ శరత్ పాల్గొన్నారు.
- కమ్మర్‌పల్లి/ఆర్మూర్‌టౌన్, జనవరి 22: స్థానిక కేజీబీవీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికల సంరక్షణ, బేటీ బచావో - బేటీ పడావో తదితర అంశాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారిణి గంగామణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో బేటీ బచావో-బేటీ పడావో అంశంపై వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించామని ఏసీడీపీవో జ్యోతి తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. సూపర్‌వైజర్ బి.శ్రీదేవి, హెచ్ఎం రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- బోధన్ రూరల్, జనవరి 22: బర్దిపూర్‌లో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెంటకలాన్ ఆధ్వర్యంలో గోదాం నిర్మాణానికి చైర్మన్ దొన్కంటి రాజారెడ్డి భూమిపూజ చేశారు. సొసైటీ కార్యదర్శి బాబా, ఉపాధ్యక్షుడు శివకుమార్, పెగడపల్లి సర్పంచ్ గుండారం శంకర్, భూలక్ష్మిక్యాంప్ సర్పంచ్ బెజ్జం వెంకట్‌రెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ సాయిరెడ్డి పాల్గొన్నారు.
- శక్కర్‌నగర్, జనవరి 22: బోధన్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల్లో 2024-25లో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు ఈనెల 23నలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.పూర్ణచందర్‌రావు కోరారు.
- మాక్లూర్, జనవరి 22: అడవి మామిడిపల్లి శివారులో నుంచి మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఒక జేసీబీని ఆదివారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. యజమానులు దాసు, నగేశ్, సాయిరాంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
- ముప్కాల్ జనవరి 21: రెంజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థుల స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యర్థులు పాఠాలు బోధించారు. హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్,జనవరి22: జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా పెర్కిట్‌లో మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట స్వామి వాహనదారులకు అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు.
- నవీపేట, జనవరి22: యంచ వద్ద గోదావరిలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం(35) లభ్యమైనట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. 35 ఏండ్ల వయస్సు ఉన్న పురుషుడి మృతదేహంగా గుర్తించారు. జీపీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న HIV ఎయిడ్స్ నివారణ కార్యక్రమము (టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్) నిజామాబాద్ సైట్‌లో పనిచేయడానికి కౌన్సిలర్ Female ఒకరు (అర్హత: MSW/MA (Sociology) సాలరీ: 16,000 + TA 1200/-) ఒకరు GNM Female (అర్హత : GNM Pass) Salary :16000/- + TA 1200/-Out Reach Staff ఇద్దరు మహిళలు (అర్హత: ఇంటర్ పాస్) 10500+TA 1500) కావలెను. Note : HIV నివారణలో పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అప్లికేషన్ సమర్పించడానికి చివరి తేది: 26-01-2024 సాయంత్రం 5-00 గం||ల వరకు
సెల్: 9885715897, 8639422001.

**CHANGE OF NAME**

★I, ARETI MALLESH (OLD NAME) H.No: 1-1,Tirmalapur,Banswada,Kamareddy,Hence Changed My Name As **ARETI MALLESHAM S/o ARETI SAILU (New Name)**
NTZ-324512

**WANTED**


★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# గణతంత్ర దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, జనవరి 22 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించి, శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, శాఖల పనితీరును చాటేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలన్నారు. లబ్ధిదారులకు ఆస్తులు, దివ్యాంగులకు బ్యాటరీ వెహికిల్స్, ఇతర ఉపకరణాల పంపిణీ కోసం చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, జడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో చందర్, ఆర్డీవో రాజేంద్రకుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి

జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈనెల 25న నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయాలని సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ, డీఈవో దుర్గాప్రసాద్, డీఐఈవో రఘురాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆరోగ్య చైతన్య వేదిక క్యాలెండర్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, డీఎంహెచ్‌వో సుదర్శనం ఆవిష్కరించారు. ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు, కన్వీనర్ ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, కావేరి దవాఖాన యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.